ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ రామిరెడ్డి

యాచారం, సెప్టెంబర్18: ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైఆర్‌జీ కేర్ స్వచ్ఛంద సంస్థ జిల్లా కో-ఆర్డినేటర్ రామిరెడ్డి అన్నారు. మండలంలోని గున్‌గల్ ఆదర్శ కళాశాలలో రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో లింక్ వర్కర్స్ ప్రాజెక్ట్ ద్వారా ఎయిడ్స్, టీబీపై విద్యార్థులకు బుధవారం అవగాహన సదస్సును నిర్వహించారు. హెచ్ఐవీ, క్షయ వ్యాధులు ఎలా సంభవిస్తాయి. వాటి నివారణ ఏమిటి, వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు సలహాలు, సూచనలిచ్చారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎయిడ్స్‌ను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎయిడ్స్ అనేది అంటు వ్యాధి కాదన్నారు. ప్రభుత్వ దవాఖానలో ఉచితంగా హెచ్ఐవీ పరీక్షలు చేయించుకోవచ్చన్నారు. వ్యాధి సోకిన వారు భయాందోళనకు గురికావొద్దని, హెచ్ఐవీ సోకిన వారి జీవితకాలం పెంచడానికి మందులు వాడి తగిన చికిత్సను పొందాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

మున్సిపల్ కమిషనర్ వెంకన్నపై చర్యలు తీసుకోండి

జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసిన మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజన్

షాద్‌నగర్, సెప్టెంబర్18: ప్రొటోకాల్ పాటించకపోవడంతో పాటు కనీస గౌరవ మర్యాదలు ఇవ్వకుండా అగౌరవపరుస్తున్న షాద్‌నగర్ మున్సిపల్ కమిషనర్ వెంకన్నపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ వైస్ చైర్మన్ ఎంఎస్. నటరాజన్ జిల్లా అడిషనల్ కలెక్టర్‌తో పాటు మున్సిపల్ శాఖ ఉన్నత అధికారులకు బుధవారం లిఖితపూర్వకంగా ఫిర్యాదుచేశారు. ప్రభుత్వ పరమైన కార్యక్రమాల నిర్వహణ, నిర్ణయాలకు కనీస ప్రొటోకాల్ పాటించకుండా ఏకపక్షంగా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థలో అగౌరవపరుస్తున్నారని వాపోయారు. మున్సిపల్ జనరల్ బాడి సమావేశాల షెడ్యూల్, ప్రతిపాదన అజెండాల తయారీ, మున్సిపల్ పనుల టెండర్ల పిలుపు, మున్సిపల్ పాలన టేబుల్ ఎజెండా అంశాల చర్చ వంటి కార్యక్రమాలకు కనీస సమాచారం ఇవ్వడం లేదని, ఉన్నత అధికారులు వచ్చినా సమాచారం ఇవ్వడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు.

పారిశుధ్యంపై దృష్టి సారించాలి

స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తున్న అధికారులు ర్యాలీలు చేపట్టిన వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు

యాచారం, సెప్టెంబర్18: స్వచ్ఛతా హీ సేవా-2024 కార్యక్రమాన్ని మండలంలో పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో నరేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులు, ఐకేపీ సీసీలు, టెక్నికల్ అసిస్టెంట్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. మండలంలో అక్టోబర్ 2వరకు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలను రోజువారీగా అన్ని గ్రామాల్లో చేపట్టి పారిశుధ్యంపై దృష్టి సారించాలన్నారు. గ్రామ వీధులు, రోడ్లు, మురుగునీటి కాలువలు శుభ్రం చేయించాలని ఆదేశించారు. తాగునీటి ట్యాంకులు, సంపులు క్రమం తప్పకుండా శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లించాలన్నారు. గ్రామాల్లో రోడ్లు, ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీవో లింగయ్య, ఏపీఎం సుదర్శన్‌రెడ్డి, ఈసీ శివశంకర్‌రెడ్డి, అధికారులు అన్నారు.

స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలి

కొత్తూరు : కొత్తూరును స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అందరిపై ఉందని మున్సిపల్ ఎన్జినీరాన్ మెంట్ ఇంజినీర్ శ్రీహరి అన్నారు. మున్సిపాలిటీలోని కృష్ణవేణి స్కూల్ విద్యార్థులకు స్వచ్ఛతపై బుధవారం అవగాహన కల్పించారు. దీంతోపాటు స్వచ్ఛత హీ సేవా 2024 కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం చేసి స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వార్డు అధికారులు, ఆర్పీలు, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

కడ్తాల్ : పరిసరాలను శుభ్రంగా ఉంచుకుందామని మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటేనే రోగాలు దరిచేరవని తెలిపారు. రోడ్ల మీద ఎక్కడపడితే అక్కడ చెత్త వేయరాదన్నారు. కాలనీలను ప్రతిరోజూ శుభ్రం చేయాలని పారిశుధ్య కార్మికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, నాయకులు నర్సింహ, శ్రీకాంత్‌గౌడ్, అంగన్‌వాడీ టీచర్లు, ఐకేపీ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కడ్తాల్: మండల కేంద్రంలో ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు, అధికారులు

తట్టిఅన్నారం పాఠశాలలో..

పెద్దఅంబర్‌పేట : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా బుధవారం మున్సిపాలిటీ పరిధి తట్టిఅన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛతపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. కౌన్సిలర్ దేవిడి గీతావేణుగోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులతో కలిసి గ్రామంలో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు.

యాచారం : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో నరేందర్‌రెడ్డి

పెద్దఅంబర్‌పేట : ర్యాలీ చేపట్టిన తట్టిఅన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు

పోటాపోటీగా గణనాథుడి లడ్డూ వేలం

కడ్తాల్ : మండల కేంద్రంతోపాటు పరిధిలోని గాన్గుమార్ల తండా పంచాయతీలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద జరిగిన వేలంపాటలో లడ్డూను మునావత్ రాకేశ్‌నాయక్ రూ.2.10 లక్షలకు, చిన్న లడ్డూను బానోవత్ శంకర్‌నాయక్ రూ.1.55 లక్షలకు, మరో చిన్న లడ్డూను సభావట్ నర్సింగ్ రూ.1.51 లక్షలకు దక్కించుకున్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, పీఏసీఎస్ డైరెక్టర్లు సేవ్యానాయక్, వెంకటేశ్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్, పార్టీ మండల అధ్యక్షులు నర్సింహ, బిచ్చానాయక్, మాజీ ఎంపీటీసీ రాములు, నాయకులు భీక్యానాయక్, లక్పతినాయక్, శ్రీను, భీమన్, రాజు, శంకర్, జగన్, శ్రీకాంత్, లక్ష్మయ్య, మల్లయ్య, శివగౌడ్, మహేందర్‌గౌడ్, యాదయ్య, రాజేందర్‌గౌడ్, మల్లేశ్‌గౌడ్, మహేశ్, రవి, ప్రవీణ్, కార్తీక్ పాల్గొన్నారు.

కడ్తాల్: గాన్గుమార్లతండాలో గణనాథుడి లడ్డూలను దక్కించుకున్న వారిని సన్మానిస్తున్న నిర్వాహకులు

షాబాద్: వినాయకుడి లడ్డూను కైవసం చేసుకున్న మహేశ్‌యాదవ్, రాజేందర్‌గౌడ్, రవీందర్

ఇబ్రహీంపట్నంలో లడ్డూ కైవసం చేసుకున్న మార్కెట్‌కమిటీ మాజీ డైరెక్టర్ ఏనుగు బుచ్చిరెడ్డి

షాబాద్ : మండలంలోని కుమ్మరిగూడ, షాబాద్ తదితర గ్రామాల్లో వినాయకుడిని ఊరేగింపుగా తీసుకువెళ్లి షాబాద్ పహిల్వాన్ చెరువులో నిమజ్జనం చేశారు. షాబాద్ పెద్ద వినాయకుడి లడ్డూను రూ.19లక్షల ఒక్క రూపాయికి మహేశ్‌యాదవ్, జడల రాజేందర్‌గౌడ్, తమ్మలి రవీందర్ టీమ్ సభ్యులు వేలం పాటలో దక్కించుకున్నారు. అదే విధంగా కుమ్మరిగూడలో వినాయకుడి లడ్డూను వేలం పాటలో పలువురు కైవసం చేసుకున్నారు.

ఎన్కేపల్లి గ్రామంలో..

చేవెళ్ల రూరల్ : చేవెళ్ల మండల పరిధి ఎన్కేపల్లి గ్రామంలోని హనుమాన్ ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూను బుధవారం రూ.2 లక్షలకు గ్రామస్తుడు కిష్టపురం శ్రీనివాస్‌గౌడ్ కైవసం చేసుకున్నాడు.

పెద్దఅంబర్‌పేట: మున్సిపాలిటీ పరిధి కుంట్లూరు వేంకటేశ్వరకాలనీలో ఏర్పాటుచేసిన వినాయకుడి లడ్డూను రూ.2.23 లక్షలకు చెలికాని గోవర్ధన్‌రెడ్డి, పూజలు నిర్వహించిన కలశాన్ని రూ.2.4 లక్షలకు కట్ట సత్యనారాయణరెడ్డి కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ అనుపమ సుప్రసేనారెడ్డి, కాలనీ ప్రెసిడెంట్ బస్వారెడ్డి, ఉత్సవ సమితి అధ్యక్షుడు కొలను ప్రభాకర్‌రెడ్డి, ఆర్ సత్యనారాయణరెడ్డి, వి.గోవర్ధన్, ఎస్.సుధాకర్‌రెడ్డి, ఆర్ పద్మారెడ్డి, బి.అంజయ్య పాల్గొన్నారు.

తుర్కగూడలో

ఇబ్రహీంపట్నంరూరల్ : మండల పరిధిలోని తుర్కగూడ గ్రామంలో నవభారత్‌యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి లడ్డూ వేలంలో గ్రామానికి చెందిన మార్కెట్‌కమిటీ మాజీ డైరెక్టర్ ఏనుగు బుచ్చిరెడ్డి పాల్గొని బుధవారం రూ.68వేలకు లడ్డూను సొంతం చేసుకున్నారు.

సురంగల్ గ్రామంలో..

మొయినాబాద్ : మండల పరిధిలోని సురంగల్ గ్రామ పంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన మహాగణపతి వినాయకుడిని మంగళవారం రాత్రి నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా లడ్డూను వేలం పాట వేయగా, గ్రామానికి చెందిన యాలాల విజయభాస్కర్‌రెడ్డి లడ్డూను రూ.3.75 లక్షలకు కైవసం చేసుకున్నాడు. అదే విధంగా హనుమాన్ దేవాలయంలో ఏర్పాటు చేసిన వినాయకుని లడ్డూను నిర్డుల ఇంద్రారెడ్డి రూ.1.50 లక్షలకు దక్కించుకోగా, కె నర్సింహగౌడ్ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూను ఎల్గని బాబయ్యగౌడ్ రూ.47 లక్షలకు కైవసం చేసుకున్నారు.

చేవెళ్ల రూరల్ : లడ్డూను కైవసం చేసుకున్న కిష్టపురం శ్రీనివాస్ గౌడ్



పెద్దఅంబర్‌పేట : కుంట్లూరులో..

మొయినాబాద్‌లోని సురంగల్‌లో లడ్డూను కైవసం చేసుకున్న యాలాల విజయభాస్కర్‌రెడ్డి, నిర్డుల ఇంద్రారెడ్డి

ఘనంగా మహా గణపతి నిమజ్జనం

యాచారం, సెప్టెంబర్18: మండలంలోని నల్లవెల్లి గ్రామంలో ఓం యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన మహా గణపతి నిమజ్జన కార్యక్రమం బుధవారం సాయంత్రం ఘనంగా జరిగింది. భక్తులు, ప్రజలు, యువకులు మహా గణపతిని దర్శించుకొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. గణపతి శోభాయాత్ర మాజీ సర్పంచ్ రాజు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కొనసాగింది. ఈ నిమజ్జన కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, యువకులు పెద్ద ఎత్తున నృత్యాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గణపయ్యకు వీడ్కోలు పలుకుతూ నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పోలెపల్లి వినోద్, నాయకులు శేఖర్, యాదగిరి, రవి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కారం

ఆమనగల్లు, సెప్టెంబర్ 18 : జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఆమనగల్లు ఎస్ఐ వెంకటేశ్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. బుధవారం ఎస్ఐ మాట్లాడుతూ ఈ నెల 18 నుంచి 28వ తేదీ వరకు జాతీయ లోక్ అదాలత్ ఉంటుందని తెలిపారు. కోర్టులో ఎప్పటి నుంచో ఉన్న కేసులను లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకొని సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కడ్తాల్ : ఆమనగల్లు పట్టణంలోని కోర్టులో ఈ నెల 28 వరకు నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సీఐ శివప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చిన్న చిన్న తగాదాలు, వాహనాల ప్రమాదాలు, భూతగాదాలు తదితర విషయాల్లో కేసులు నమోదు చేసుకున్న వారు రాజీ పడేందుకు లోక్ అదాలత్‌ను నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట ఎస్ఐ వరప్రసాద్, కానిస్టేబుల్ రామ్‌కోటి ఉన్నారు.

గురుకుల ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి

నిరసన తెలుపుతున్న గురుకుల ఉపాధ్యాయులు

యాచారం, సెప్టెంబర్18: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, జనరల్ గురుకుల విద్యా సంస్థల్లో విధుల నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని గురుకుల విద్యా స్టీరింగ్ కమిటీ సభ్యుడు, ఆల్ తెలంగాణ గవర్నమెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కూకుట్ల యాదయ్య అన్నారు. గురుకుల ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండలంలోని గురుకుల బాలుర వసతిగృహంలో గురుకుల విద్యా జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అశాస్త్రీయంగా ఉన్న పాఠశాలలు, కళాశాలల పని వేళలను సవరించాలన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగులందరికీ ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలన్నారు. డైట్ చార్జీలను పెంచి, నాణ్యమైన ఆహారాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బీ.వీ నాయక్, నరేందర్, పాండునాయక్, మధు, నాగేశ్వరరావు, మాధవి, గీత ఉన్నారు.

ఏఐటీయూసీ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ఈ నెల 23, 24తేదీల్లో శంషాబాద్, తుక్కుగూడలో జరిగే రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల వాల్‌పోస్టర్‌ను మండల ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ముత్యాల యాదిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమావేశాలను ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు అజ్మీరాహరిసింగ్‌నాయక్, దాసరి ప్రసాద్, వేషాల నర్సింహ, పుల్లయ్య, నారాయణ, నరసింహ, ఈశ్వరయ్య, రాములు, శ్రీనివాస్, సాగర్ మల్లెపల్లి రవి, అంజి పాల్గొన్నారు.

- అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబర్ 18

బీఆర్ఎస్ నేతకు పరామర్శ

మంద నర్సింహ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు ప్రశాంత్‌రెడ్డి తదితరులు

ఇబ్రహీంపట్నంరూరల్, సెప్టెంబర్ 18 : మండల పరిధిలోని తుర్కగూడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్‌పార్టీ నాయకుడు, ఓయూ విద్యార్థి సంఘం నాయకుడు మంద సురేశ్ తండ్రి మంద నర్సింహ ఇటీవల మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్‌రెడ్డి, గ్రంథాలయసంస్థ జిల్లా మాజీ చైర్మన్ సత్తువెంకటరమణారెడ్డి బుధవారం మండల పరిధిలోని తుర్కగూడ గ్రామంలో నర్సింహ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు సురేశ్ కుటుంబసభ్యులను పరామర్శించారు. వీరి వెంట మాజీ ఎంపీపీ కృపేశ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బుగ్గరాములు, బీఆర్ఎస్ నాయకులు యాదగిరి, శేఖర్‌గౌడ్, యాదగిరి, ప్రవీణ్, శివసాయి, గణేశ్‌గౌడ్, ప్రసాద్‌గౌడ్, ప్రవీణ్‌నాయక్, వీరేశ్ ఉన్నారు.

నేడు సమావేశం

కడ్తాల్, సెప్టెంబర్ 18: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని అన్ని రాజకీయ పార్టీల మండల అధ్యక్షులతో సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సుజాత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గురువారం ఉదయం 11 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఆయా పార్టీలకు చెందిన అధ్యక్షులు సమావేశానికి హాజరు కావాలని ఆమె కోరారు.

24న అభినందన సభ

షాద్‌నగర్‌రూరల్, సెప్టెంబర్ 18 : ఫరూఖ్‌నగర్ మండలంలోని రాయికల్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 24న ఉపాధ్యాయులకు అభినందన సభను నిర్వహించనున్నట్లు పాఠశాల ఉపాధ్యాయులు ఒక ప్రకటనలో తెలిపారు. సుదీర్ఘకాలం పాటు ఈ పాఠశాలలో విద్యను బోధించి ప్రమోషన్, బదిలీలపై వెళ్లిన ఉపాధ్యాయులు, పాఠశాలకు బదిలీపై విచ్చేసిన ఉపాధ్యాయులను సన్మానించనున్నట్లు తెలిపారు. ఈ అభినందన సభకు పాఠశాల కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు హాజరుకావాలని కోరారు.

సేఫ్టీ పిన్ మింగిన మూడు నెలల శిశువు

అత్యవసర చికిత్స చేసి ప్రాణాలు కాపాడిన వైద్యులు

ఖైరతాబాద్, సెప్టెంబర్ 18 : సేఫ్టీ పిన్ మింగి ప్రాణాపాయ స్థితిలో ఉన్న మూడేండ్ల శిశువుకు వైద్యులు అత్యవసర చికిత్స నిర్వహించి ప్రాణాలు కాపాడారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్‌కు చెందిన సత్యనారాయణ, సౌజన్య దంపతుల మూడేండ్ల పసికందు ప్రమాదవశాత్తు సేఫ్టీ పిన్‌ను నోట్లో పెట్టుకొని మింగేసింది. వెంటనే బంజారాహిల్స్‌లోని అంకురా దవాఖానకు తీసుకువచ్చారు. కన్సల్టెంట్ పీడియాట్రిక్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్, హెపటాలజిస్ట్ డాక్టర్ పారిజాత్‌రామ్ త్రిపాఠి వివిధ పరీక్షలు నిర్వహించగా, కడుపులో లైనింగ్‌కు గుచ్చుకున్నట్లు గుర్తించారు. వెంటనే అత్యవసర ఎండోస్కోపీ విధానంతో రెండు సెంటీమీటర్ల సేఫ్టీ పిన్నును తొలగించారు.

శిబిరంలో మందులు అందజేస్తున్న నాయకులు, ట్రస్ట్ సభ్యులు

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

కడ్తాల్ (తలకొండపల్లి), సెప్టెంబర్ 18: తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామంలో బుధవారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, కామినేని దవాఖాన, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేశ్ ప్రారంభించారు. ఈ శిబిరంలో 261 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేసినట్లు వైద్యులు అఖిల్, అనిల్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు గోపాల్‌నాయక్, జ్యోతయ్య, లక్ష్మణ్‌నాయక్, మాజీ ఎంపీటీసీ యాదయ్య, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, సభ్యులు రమేశ్, కొండల్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, పాండురెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఓంకారం, వీరేశలింగం, పీఏసీఎస్ డైరెక్టర్ దేవులానాయక్, నాయకులు శ్రీధర్‌రెడ్డి, మల్లారెడ్డి, బాలమల్లేశ్, మల్లేశ్, రమేశ్, నరేశ్‌రెడ్డి, శ్రీను, కృష్ణయ్య, శ్రీశైలం, అశోక్, ఏఎన్ఎం, ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సెల్‌ఫోన్ల అప్పగింత

కడ్తాల్, సెప్టెంబర్ 18ః కడ్తాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న నాలుగు సెల్‌ఫోన్లను రికవరీ చేసినట్లు సీఐ శివప్రసాద్ తెలిపారు. పోలీస్‌స్టేషన్ పరిధిలోని సాయిరెడ్డిగూడెం, హైదరాబాద్, కడ్తాల్, రావిచేడ్ గ్రామాలకు చెందిన వాసు, సందీప్, గిరి, సంతోశ్ తమ సెల్‌ఫోన్లను పోగొట్టుకోగా, బాధితులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రికవరీ చేసిన సెల్‌ఫోన్లను బుధవారం పోలీస్‌స్టేషన్‌లో బాధితులకు అప్పగించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎవరైనా సెల్‌ఫోన్లు పోగొట్టుకుంటే వెంటనే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. దరఖాస్తును సీఈఐఆర్‌లో అప్‌లోడ్ చేస్తామని పేర్కొన్నారు. ఫోన్లను అందజేసిన పోలీసులకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

బాధితులకు సెల్‌ఫోన్లను అందజేస్తున్న సీఐ శివప్రసాద్, ఎస్ఐ వరప్రసాద్

ఆర్థిక సాయం అందజేత

కడ్తాల్, సెప్టెంబర్ 18: గ్రామంలో ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరినీ ఆదుకుంటానని యువ నాయకుడు బోదాసు మహేశ్ అన్నారు. మండల పరిధిలోని న్యామతాపూర్ గ్రామానికి చెందిన ఉడుతల జ్యోతి అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న మహేశ్ బుధవారం ఉదయం స్థానిక నాయకులతో కలిసి జ్యోతి మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. అదే విధంగా తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామానికి చెందిన మల్లయ్య మృతి చెందగా, విషయం తెలుసుకున్న నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.3వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్కరినీ ఆర్థికంగా ఆదుకుంటామని తెలిపారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు శ్రీశైలం, నాయకులు నర్సింహ, చెన్నయ్య, జంగయ్య, విజయ్‌కుమార్, చందు, రామచంద్రయ్య, శ్రీను, సత్యం ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు